క్లుప్తంగా

వీరాంజనేయునికి విశేష పూజలు

రాపర్ల(పామర్రు): మాఘ మాసం బహుళ శనివారం పురస్కరించుకుని మండలంలోని రాపర్ల గ్రామంలో ఉన్న వీరాంజనేయస్వామి వారికి విశేష పూజలను నిర్వహించారు. తొలుత స్వామికి ఆవుపాలు, ఆవు పెరుగు, నెయ్యి, తేనె, పంచదారలతో ప్రత్యేకంగా అభిషేకం చేశారు. అనంతరం పలు రకాల పళ్ల రసాలతో నవరసాభిషేకం, పసుపు, కుంకుమ, గంధం, గంగ సిందూరాలతో స్వామికి స్నపనలు నిర్వహించారు. శత నామాలతో స్వామికి పూజలు చేసి నీరాజన మంత్ర పుష్పాలను ఇచ్చారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాకర్ల ప్రభాకరరావు, తుంగల అంజయ్య, భక్తులు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన



కూచిపూడి(మొవ్వ): మొవ్వ ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం 11 నుంచి 18 సంవత్సరాల బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కూచిపూడి అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త ముళ్ళపూడి సరస్వతి శనివారం కిశోర బాలికలకు బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, పౌష్టికాహారం ఆవశ్యకత, ఉన్నత విద్య, సమతుల్య ఆహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కేంద్రం పరిధిలోని చిన్నారుల ఎత్తు, బరువులను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో హెల్పర్ అనూరాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం

గుడివాడటౌన్: పట్టణానికి చెందిన షహీద్ భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ గుడివాడ యూత్ ఆధ్వర్యంలో సభ్యులు శనివారం రక్తదానం చేశారు. పట్టణానికి చెందిన జి.కృష్ణార్జునరావు రక్తహీనతతో బాధపడుతున్న నేపథ్యంలో యూత్ సభ్యులు పెనుమోతు వంశీకృష్ణ రక్తదానం చేశారు. ఉంగుటూరు గ్రామానికి చెందిన గంటా శివకుమారికి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రక్తం అవసరం కాగా ఎండీ అహ్మద్ బాషా స్పందించి రక్తదానం చేశారు.

లోక్ అదాలత్‌లో 1941 కేసులు పరిష్కారం



గుడివాడటౌన్: రాజీమార్గమే రాజమార్గమని 11వ అదనపు జిల్లా జడ్జి జి.రజని అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కక్షిదారుల సౌకర్యార్థం మొత్తం నాలుగు బెంచీలు ఏర్పాటు చేశామని అందులో సివిల్- 19, క్రిమినల్- 1844, ప్రీలిటిగేషన్ కేసులు-78 కేసులు పరిష్కరించామన్నారు. వీటి విలువ సుమారు రూ.83 లక్షల 15 వేలు అని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎ.పూర్ణిమ, జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ కిషోర్‌కుమార్, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ బి.శ్రీదేవి, పోలీస్, బ్యాంకు, ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

856 కేసులు పరిష్కారం

కైకలూరు: రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం ఉత్తమమని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.షణ్ముఖరావు చెప్పారు. కైకలూరు కోర్టులో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కె.శ్రీహరితో కలసి జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించారు. ముందుగా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా కక్షిదారులకు చట్టాలపై అవగాహన కలిగించారు. అనంతరం మనోవర్తి, క్రిమినల్, గృహహింస, చెక్‌బౌన్సు, ఎస్‌టీసీ వంటి 856 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించి, కక్షిదారులకు రూ.37,91,924 నగదును పరిహారంగా అందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెలగంశెట్టి శ్రీనివాసరావు, ఏపీపీ వడ్లాని శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ కాంతులు

- కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు
- పెదగొన్నూరులో గడప గడపకు మన ప్రభుత్వం



పెదగొన్నూరులో వృద్ధురాలికి సంక్షేమ పథకాల గురించి వివరించి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ఇంటింటా సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెదగొన్నూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా మూడేళ్లుగా ఏటా వేల కోట్ల రూపాయల వ్యయంతో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి కుటుంబం ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందుతూ ఆర్థికంగా బలపడుతున్నాయన్నారు. నియోజకవర్గంలో 13వేల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు జారీ చేసి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులిచ్చి సొంతింటి కల నెరవేరుస్తున్నామన్నారు. ప్రతి కుటుంబం విద్యాపరంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ అభిమతమని అన్నారు. ఇందుకనుగుణంగా అమ్మ ఒడితో పాటు కళాశాల విద్యార్థులకు ఫీజుల రాయితీ, వసతి దీవెన వంటి పథకాలు అమలు చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. మహిళలంతా ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, సర్పంచ్ తాడంకి శిరీష, ఎంపీటీసీ తుమ్మలపల్లి ఏసుబాబు, సొసైటీ అధ్యక్షుడు శ్రవణం పూర్ణచంద్రరావు, మాజీ సర్పంచ్ బత్తుల నాగబాబు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, ప్రధాన కార్యదర్శి బత్తుల సత్యదాస్, గ్రామ కన్వీనర్ బత్తుల మురళీకృష్ణ, నేతలు బత్తుల సత్యదాస్, తాడంకి రాజేష్, యండూరి సుబ్రహ్మణ్యం, చిన్నం హరిబాబు, పక్కిరి రాంబాబు, బొర్రా శేషుబాబు, బేతపూడి వెంకటరమణ, గూడపాటి వరప్రసాద్, దాకరపు శ్రీనివాసు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణమండపం ఏర్పాటు అభినందనీయం



సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు

పామర్రు(పమిడిముక్కల): పమిడిముక్కల మండలం పెనుమత్స గ్రామంలోని పెనుమత్స మహా యోగిని ఆశ్రమ ప్రాంగణంలో కేడీసీసీ బ్యాంక్ జిల్లా మాజీ చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావ్ సౌజన్యంతో రూ.25 లక్షల నిధులతో ఏర్పాటుచేసిన కల్యాణ మండపాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో సహకార సంఘాల పటిష్టతకు వెంకట్రావ్ చేసిన కృషి అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కల్యాణ మండపాల అవసరం ఎంతైనా ఉన్నదని గుర్తించి గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాల కోసం ఇక్కడ కల్యాణ మండపం ఏర్పాటు చేయటం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. మాజీ శాసన సభ్యుడు దాసరి బాలవర్ధనరావు మాట్లాడుతూ వెంకట్రావ్ చేసిన సేవలను గుర్తించి ఆయనకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో నిర్మాణ దాతలు యార్లగడ్డ రామశేషగిరిరావు, లక్ష్మీ సామ్రాజ్యం, గన్నవరం ఏఎంసీ మాజీ చైర్మన్ కోటగిరి వర ప్రసాద్, మాజీ ఎంపీపీ తుల్లిమిల్లి ఝాన్సీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగానికి పునరుజ్జీవం



మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న జెడ్పీటీసీ వెంకట రమణ కుమారి

పామర్రు(పమిడిముక్కల): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలనే ప్రభుత్వ విద్యారంగం పునరుజ్జీవం పొందిందని జెడ్పీటీసీ, విద్యా, వైద్య స్టాండింగ్ కమిటీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి అన్నారు. పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామంలోని ప్రీ హైస్కూల్‌ను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భోజన పథకాన్ని ప్రతిరోజూ నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా నిర్వహించాలని అన్నారు. ఈ విధంగా నిర్వహించేలా చూసే బాధ్యత పాఠశాల సిబ్బందిదే అని అన్నారు. పిల్లలకు వంట వండిపెట్టడం ఒక మహద్భాగ్యంగా భావించి వంట ఏజెన్సీలు తాజా వస్తువులతో వంట నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, పాఠశాల హెచ్ఎం కోడెబోయిన నాగ రమేష్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, తాతినేని రామ్మోహన్‌రావు, రాజేంద్ర ప్రసాద్, దారం జయంత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన బ్లాక్ స్థాయి క్రీడల పోటీలు



విజేతలైన క్రీడాకారులతో నిర్వాహకులు

గుడివాడటౌన్: స్థానిక ఎస్‌పీఎస్ హైస్కూల్‌లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో శుక్ర, శనివారాలలో జరిగిన ఆటల పోటీలు ముగిశాయి. బాలురు, బాలికల విభాగాలకు కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన విభాగం అధికారి సుంకర రాము మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించి జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించామన్నారు. ఇక్కడ విజేతలైన వారికి ఈ నెలాఖరులోపు జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తామని, దశలవారీగా విజేతలు జాతీయ స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, ఎస్‌పీఎస్ హైస్కూల్ హెచ్ఎం టీఈ రాణి, వ్యాయామ ఉపాధ్యాయులు మడకా ప్రసాదు, కె.అనూరాధ, వడ్డాది చారిటబుల్ ట్రస్ట్ అధినేత వడ్డాది రాజేష్, ఎన్జీఓ వినోద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యావ్యాప్తికి అడుసుమిల్లి కృషి



గుడ్లవల్లేరు: గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామంలో సాంకేతిక విద్యా వ్యాప్తికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత అడుసుమిల్లి అశ్వర్థ నారాయణమూర్తి అని నారాయణమూర్తి గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసాద్‌కొనియాడారు. గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో శనివారం నారాయణమూర్తి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి, వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రిరావు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అడుసుమిల్లి వర్ధంతి సందర్భంగా పేదలు, రోగులను ఆదుకోవటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ట్రస్ట్ చైర్మన్ కృష్ణారావు, కాలేజీ సభ్యుడు ఈడె రామారావు తదితరులు పాల్గొన్నారు.

కక్షిదారులకు వీల్‌చైర్ వితరణ

గుడివాడటౌన్: స్థానిక ఏలూరు రోడ్‌లోని కోర్టు సముదాయాలలో దివ్యాంగ కక్షిదారుల కోసం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు డాక్టర్ కేవీఎన్‌బీ శర్మ శనివారం వీల్‌చైర్‌ను వితరణగా అందజేశారు. స్థానిక 11వ అదనపు జిల్లా జడ్జి జి.రజనికి దీనిని అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టు ప్రాంగణంలో వృద్ధులు, దివ్యాంగులు పై అంతస్తుకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బట్టు సత్యన్నారాయణ, మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పి.వేణుగోపాలరావు, అధ్యక్షుడు యు.మారుతీప్రసాద్, కార్యదర్శి బి.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న'కు శ్రీకారం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

మండవల్లి: స్థానిక మార్కెట్‌యార్డు ప్రాంగణంలో శనివారం ''మా నమ్మకం నువ్వే జగనన్న'' కార్యక్రమానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) శ్రీకారం చుట్టారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్యే డీఎన్నార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కష్టించి పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వలంటీర్లు నూరు శాతం ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తున్నారని చెప్పారు. అర్హులు ఏఒక్కరినీ వదలకుండా పథకాలు అందజేయాలని సూచించారు. ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పార్టీ ఇచ్చిన ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ, ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ అగస్టీ ఆదివిష్ణు, రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు చేబోయిన వీర్రాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, గుడివాడ తమ్మిస్వామి, గుడివాడ మురళీకృష్ణ, బొమ్మనబోయిన గోకర్ణ, బొమ్మనబోయిన ప్రసాద్, సైమన్, మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు

ఎంపీపీ కొండేటి ఇందిర



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ ఇందిర

భట్లపెనుమర్రు(మొవ్వ): రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల నుంచి ఏ విధమైన అభ్యంతరాలు, ఫిర్యాదులు వచ్చినా సహించేది లేదని ఎంపీపీ కొండేటి ఇందిర సూచించారు. మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలోని ఎస్‌పీఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఎంపీపీ కొండేటి ఇందిర పరిశీలించారు. విద్యార్థుల నుంచి ఆహార నాణ్యత విషయంపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్టు తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న పథకాల అమలు, అటెండెన్స్ తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చిలుకూరి బాలసుబ్రమణ్యం, పీఎంసీ కమిటీ చైర్మన్ పెనుమత్స సురేష్, నాయకులు కొండేటి చందు, జుజ్జువరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గోపవరంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థల పరిశీలన



విద్యుత్ సబ్‌స్టేషన్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ జె.పద్మ జనార్ధనరెడ్డి

కైకలూరు: నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టడానికి విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. గోపవరం గ్రామంలో 220/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలాన్ని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ జె.పద్మ జనార్ధనరెడ్డితో కలసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 7 నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇప్పటికే రెండు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. త్వరలో గోపవరంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూ సేకరణ చేస్తామన్నారు. ఏపీసీడీసీఎల్ సీఎండీ జె.పద్మ జనార్ధనరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే డీఎన్నార్ సిఫార్సుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రత్యేక అనుమతులు ఇచ్చారన్నారు. దీని వల్ల కైకలూరు, కలిదిండి, మండవల్లి మండలాల్లో ఆక్వా రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆక్వా రైతులకు 24/7 నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉలిసి వసంతకుమారి, అల్లూరి మంగారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏఎస్ఎస్ చౌదరి, నాయకులు శ్యామ్‌బాబు, ఏపీ ట్రాన్స్‌కో గ్రిడ్, ట్రాన్స్‌మిషన్ మేనేజింగ్ డైరెక్టరు ఏవీకే భాస్కర్, చీఫ్ ఇంజినీరు సుదీవన్‌కుమార్, పర్యవేక్షణ ఇంజినీర్ జనార్ధన్‌రెడ్డి, కన్‌స్ట్రక్షన్ ఈఈ సత్యనారాయణ, డీఈఈ సి.రామకృష్ణ, ఏడీ రామయ్య, ఏఈలు సత్యనారాయణ, మల్లికార్జునరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న బెల్ కంపెనీ జీఎం శేష దేవుడు

నిమ్మకూరు(పామర్రు): క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులు అలవర్చుకుని ఉన్నతులుగా ఎదగాలని మచిలీపట్నం బెల్ కంపెనీ జనరల్ మేనేజర్ డి.శేషదేవుడు అన్నారు. మండలంలోని నిమ్మకూరు గ్రామంలో గల ఏపీఆర్‌జేసీ గురుకుల కళాశాల వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శేషదేవుడు మాట్లాడుతూ చదువుతో పాటుగా విద్యార్థులు ఆటలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చే విధంగా శిక్షణ ఇవ్వాలని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రెజరర్స్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్ ఎస్.మోహన్‌రావు, మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, ఎస్ఆర్ఎస్‌వీ బీఎడ్ కళాశాల అధ్యాపకుడు కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమర గాయకుడు ఘంటసాలకు ఘన నివాళి



ఘంటసాలకు నివాళులు అర్పిస్తున్న ఘంటసాల చైతన్య వేదిక సభ్యులు

గుడివాడటౌన్: సినీ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి శనివారం గుడివాడలో ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామమైన గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో ఉన్న ఘంటసాల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరెడ్డి, పి.శ్రీనివాసరావు, జి.సుబ్రహ్మణ్య ప్రసాదు, దండమూడి సీతారామస్వామి, మరీదు వెంకటేశ్వరరావు, పలువురు ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.

- ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రాజబాపయ్యచౌక్ వద్ద గల ఘంటసాల విగ్రహానికి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఘంటసాల గేయాలను గాయకులు పాడి వినిపించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాదు, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, బొప్పన కుటుంబరావు, బొగ్గరపు తిరుపతయ్య, లింగం చిట్టిబాబు, ఎం.రామకృష్ణ, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళలను, కళాకారులను సహృదయంతో ఆదరించాలి



ఘంటసాల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాపీఠం అధ్యక్షుడు మురళీకృష్ణ తదితరులు

పామర్రు: అంతరించి పోతున్న కళలను, కళాకారులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందని పద్మశ్రీ ఘంటసాల, ఎస్పీ బాలు స్మారక కళాపీఠం అధ్యక్ష , ఉపాధ్యక్షులు కాటూరి వెంకట మురళీ కృష్ణ, కోటి పాండురంగారావు అన్నారు. స్థానిక హితమ్ పాఠశాలలో ఘంటసాల వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కళాపీఠం ద్వారా కళాకారులను గుర్తించి వారిని సన్మానించుకోవడం ప్రశంసనీయమన్నారు. అనంతరం సంగీత విభావరి నిర్వహించి ఘంటసాల పాటలను రాగయుక్తంగా ఆలపించారు. సీనియర్ సిటిజన్స్‌ను ఘనంగా సన్మానించారు. హితమ్ స్కూల్ ప్రిన్సిపాల్ నందిపాటి హేమంత్‌రెడ్డి, సభ్యులు ఎన్.నాగిరెడ్డి, మహాదేవ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాతా

ఐనంపూడి(పామర్రు): నాబార్డు వారి సౌజన్యంతో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ ఆదేశాల మేరకు మండలంలోని ఐనంపూడి గ్రామ పీఏసీఎస్ వద్ద శనివారం కళాజాతా కార్యక్రమం నిర్వహించారు. బిళ్లపాడు గ్రామానికి చెందిన కళాభారతి బృంద కళాకారులు కళాజాతా కార్యక్రమాన్ని అద్భుతంగా చేశారు. బ్యాంక్ వారు రైతులకు అందిస్తున్న వ్యవసాయ రుణాలు, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, నగదు రహిత లావాదేవీలు, సైబర్ నేరాలను ఏ విధంగా అరికట్టాలి, వివిధ రంగాల వారికి అందిస్తున్న రుణ సౌకర్యాలు తదితర విషయాలపై కళాకారులు పాటల ద్వారా, వీధి నాటికల ద్వారా కళాజాతా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బలుసు హరికిరణ్, సెక్రటరీ రాణి, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

కైకలూరు: కలిదిండి శ్రీ పాతాళ భోగేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) శనివారం తన నివాస గృహం వద్ద ఆవిష్కరించారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు లక్ష మంది భక్తులు శివరాత్రికి స్వామిని దర్శించుకునే అవకాశం ఉందన్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి శివరాత్రి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.

పాస్టర్ల సంక్షేమం కోసం పలు ప్రభుత్వ పథకాలు

పామర్రు: క్రైస్తవుల సంక్షేమమే పరమావధిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పరిపాలన చేస్తోందని ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల అన్నారు. స్థానిక చాట్లవానిపురంలోని విజన్ లైఫ్ సెంటర్‌లో శనివారం నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్ల సంక్షేమం కోసం ఎన్నో వినూత్న పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎం.మోషే, వై.సంగీతరావు, ఎస్.సామ్యూల్, వి.సునీల్, బీవి సాగర్ పాల్గొన్నారు.

దీన్‌దయాళ్‌కు బీజేపీ ఘన నివాళి

గుడివాడటౌన్: దేశానికి ఆదర్శ నాయకత్వాన్ని అందించిన గొప్ప నాయకుడు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని బీజేపీ నాయకులు అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో దీన్‌దయాళ్ వర్ధంతి జరిపారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు అంగడాల సతీష్, శలంకాయల మురళి, ఎస్.ప్రసాదు, షేక్ సుభాని, కె.కిరణ్, ఆర్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ మండలంలో...

గుడివాడ రూరల్ మండలం బిళ్లపాడు గ్రామంలో ఆల్ ఇండియా భారతీయ జనతాపార్టీ బిళ్లపాడు శాఖ ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి జరిగింది. ఆయనకు నాయకులు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎస్.శంకరరావు, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.